## వాహనాల బహిరంగ వేలం వాయిదా



యాడికి, నవంబర్ 4 (అనంత ప్రభ)

యాడికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్సైజ్ నేరములలో పట్టుబడిన నాలుగు ద్విచక్ర వాహనాలను ఎక్సైజ్ సూపరిండెంట్ ఆధ్వర్యంలో నేడు యాడికి పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించవలసిన బహిరంగ వేలం వాయిదా వేయడము జరిగిందని యాడికి సిఐ ఈరన్న తెలిపారు వేలం నిర్వహణకు సంబంధించిన తేదీని తరువాత పత్రికా ప్రకటన ద్వారా తెలియజేయబడుతుందని సి ఐ తెలిపారు

## యాడికి మండలంలోని పలు గ్రామాల్లో జెడ్ పి సీఈఓ పర్యటన



యాడికి, నవంబర్ 4 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓ శివశంకర్ యాడికి మండలంలోని రాయలచెరువు, యాడికి, వేములపాడు మరియు ఎన్ చిక్కేపల్లి గ్రామ పంచాయతీలను మంగళవారం సందర్శించారు. పంచాయతీల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు, శుభ్రత కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల అమలు పరిస్థితిని సీఈఓ సమీక్షించారు. గ్రామస్థులతో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని, పంచాయతీ స్థాయిలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో యాడికి మండల ఎంపీడీవో వీర రాజు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

## రాయల "చెరువు" నీటితో నిండడంతో అధికారుల పరిశీలన



యాడికి, నవంబర్ 4 (అనంత ప్రభ)

యాడికి మండలము రాయలచెరువు చెరువు కాలువ నీటితో పూర్తిగా నిండిపోవడంతో చెరువు తూము, కట్ట మోరవలను మైనర్ ఇరిగేషన్ శాఖ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాము , డిప్యూటీ ఇంజనీర్ నాగేశ్వర శర్మ , మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, మాజీ ఆయకట్టు ప్రెసిడెంట్ నారాయణప్ప తదితరులు చెరువు స్థితిని సమీక్షించి, నీటి మట్టం, కట్ట మోరవల దృఢత వంటి అంశాలను పరిశీలించారు. రైతులకు చెరువులో నీరు సమృద్ధిగా నిల్వ ఉండడంతో సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని తెలిపారు. గ్రామ ప్రజలు, రైతులు చెరువు నిండిపోవడంతో ఆనందం వ్యక్తం చేశారు.


## ఓటర్ జాబితా పరిశీలన



యాడికి, నవంబర్ 4 (అనంత ప్రభ)

యాడికి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు మరియు గ్రామ ఇంచార్జిలు, బూత్ స్థాయి ఏజెంట్లు ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ పరిధిలోని ఓటర్ జాబితాను పరిశీలించాలని యాడికి టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు తెలిపారు. చనిపోయిన వ్యక్తుల పేర్లు, రెండు సార్లు నమోదైన ఓట్లు, ఫేక్ ఓట్లు ఉన్నట్లయితే వెంటనే సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ ను సంప్రదించి ఫారం-7 ద్వారా తొలగింపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ప్రతి ఒక్కరు తమ బూత్ స్థాయిలో ఓటర్ జాబితాపై బాధ్యత వహించాలని పార్టీ నాయకత్వం పిలుపునిచ్చిందని, ఓటర్ లిస్టులో మార్పులు, తొలగింపులు లేదా ఇతర సంబంధిత అంశాలపై సందేహాలు ఉన్నవారు సోమశేఖర్ ( 9441145966) ను సంప్రదించవచ్చని రుద్రమ నాయుడు తెలిపారు

## నేడు కార్తీక పౌర్ణమి



యాడికి, నవంబర్ 4 (అనంత ప్రభ)

కార్తీక మాసం ఆధ్యాత్మిక సాధకులకు మోక్షమార్గమని పండితులు చెబుతుంటారు. సర్వమంగళకర మాసమైన కార్తీకమాసంలో హరిహరులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తీక మాసం ప్రతిరోజు శుభప్రదమైనదే ఒక్కో రోజుకు ఒక్కో విశిష్టత ఉంటుంది ముఖ్యంగా కార్తీక పౌర్ణమి కార్తీక ఏకాదశి ద్వాదశి సోమవారాలు భక్తులు మరింత పవిత్రంగా భావిస్తారు. నేడు కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈరోజు ఉపవాసం ఉంటే కోటి పూజలతో సమానమైన పుణ్యఫలితం కలుగుతుందని పెద్దలు చెబుతారు. పురాణాల ప్రకారం కార్తీక పౌర్ణమి నాడు శివుడు మరియు విష్ణువు ఒకే రూపంలో హరిహర రూపంలో దర్శనం ఇచ్చి విశ్వానికి ఏకత్వ సందేశం ఇచ్చారని పురాణాలు చెబుతున్నాయి. ఈ రోజున మనలోని చీకటిని, అజ్ఞానాన్ని, అహంకారాన్ని తొలగించి, ప్రేమ జ్ఞానం భక్తి అనే దీపాలను వెలిగించమని సూచిస్తుంది.

## నగరూరు గ్రామంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం



యాడికి, నవంబర్ 4 (అనంత ప్రభ)

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మార్గదర్శకత్వంలో రాష్ట్ర జాయింట్ సెక్రటరీ వెన్నపూస వెంకటరామిరెడ్డి మరియు సీనియర్ నాయకులు భోగాతి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యములో వైసిపి నాయకులు కార్యకర్తలు కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడంవల్ల పేద విద్యార్థులు ఎదుర్కొనే ఇబ్బందులను ప్రజలకు వివరించారు. విద్య అందరికీ అందుబాటులో ఉండాలని, ప్రభుత్వ వైద్య విద్యను ప్రైవేట్ చేతుల్లోకి వెళ్లనివ్వకూడదని ఈ సందర్భంగా నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామ నాగేందర్ రెడ్డి, సర్పంచ్ రుక్మానందరెడ్డి, పి భాస్కర్ రెడ్డి, బి కృష్ణారెడ్డి, వి ఆదినారాయణ రెడ్డి, జి హనుమంత రెడ్డి, ఎన్ శివ ప్రహల్లాద్ రెడ్డి, బి నాగేశ్వర్ రెడ్డి, యోగానంద రెడ్డి, బి నాని, నారాయణస్వామి, ప్రసాదు, పి లక్ష్మీనారాయణ, కంబగిరి రెడ్డి, ప్రతాప్, నరేష్, నాగిరెడ్డి, రామ్మోహన్ రెడ్డి, వీరారెడ్డి, వెంకట నారాయణ, నాగ రంగయ్య, సూరి, చెన్నారెడ్డి, బాలకృష్ణ, లక్ష్మీదేవి, హరిత, రామలక్ష్మి, సులోచన, అచ్చక్క, లలిత, నీలాంబరి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## అండర్ -14 క్రికెట్ ఆటగాళ్లకు అన్యాయం జరిగిందని తండ్రి ప్రెస్ మీట్




అనంతపురము, నవంబర్ 4 (అనంత ప్రభ)

అనంతపురం నగరంలోని ప్రెస్ క్లబ్ లో పాత్రికేయుల సమావేశంలో చంద్రశేఖర్ చౌదరి అనే వ్యక్తి ఈ రోజు ప్రముఖ వార్తా పత్రికలో వచ్చిన ఒక కథనంలోని ఆరోపణలు గురించి మాట్లాడుతూ నకిలీ పుట్టినరోజు పత్రాలు సమర్పించి క్రికెట్ ఆడడానికి వస్తున్నారని ప్రచురణ అయ్యిందని, మరి గత సంవత్సరం పాల్గొన్న వారి పత్రాల యొక్క ప్రస్తుత స్థితినీ ఆదారం చేసుకొని వారి పైన ఎలాంటి చర్యలు తీసుకున్నారని, నకిలీ పుట్టినరోజు పత్రాలు సమర్పించిన వారిపై కనీసం 2 సంవత్సరాల ఎత్తివేత ఉంటుంది కానీ ఎవరి మీద ఎలాంటి చర్యలు తీసుకోలేదని అనంతపురం జిల్లా క్రికెట్ అసోసియేషన్ ను ప్రశ్నించారు. ఈ సంవత్సరం పోటీలో పాల్గొన్న వారి పత్రాలలో కనీసం 5 మంది అయినా నకిలీ పత్రాలు సమర్పించి ఉండి ఉంటారని మరి వారి మీద ఎలాంటి చర్యలు తీసుకున్నారనీ, అండర్-16, 19 కు గత సంవత్సరం అండర్ -14 ఆడిన వారికి ప్రాబబుల్ మాచ్ ఏర్పాటు చేసి ప్రతిభ ఉన్న ఆటగాడిని ఎంపిక చెయ్యాలి కానీ అలా జరగలేదు. అందుకే ఈ విషయాన్ని మీడియా ముందు మిమ్మల్ని ప్రశ్నిస్తున్న అని తెలియజేసారు. ఇందులో నా కుమారుడు పావన్ కు అన్యాయం చేశారనీ వాపోయారు. నా కుమారుడి లాగ ఇంకా ఆరు మంది ఆటగాళ్లకు అన్యాయం చేశారని తెలియజేసారు. దయచేసి ఎప్పుయికైనా ఆటాగాళ్లపైన వారి మనోభావాలపైన దెబ్బ కొట్టరాదు. మరియు టీమ్ లో బౌలర్ లను తీసుకోకుండా బాట్స్మన్ లను ఆడిస్తూ వాళ్లకు నచ్చినా ఆటాగలను బ్యాటింగ్ కూడా ఆడిస్తున్నారు ఇలా ఐదు సంవత్సరాలలో ఇలా జరగడం మొదటి సారిగా జరుగుతుంది అంటూ పత్రిక ముకంగా తెలిపారు.

## కర్నూలులో జరుగు వాల్మీకి బోయల దృఢ సంకల్ప దీక్షను జయప్రదం చేయండి



మంత్రాలయం, నవంబర్ 4 (అనంత ప్రభ)

వాల్మీకి బి లక్ష్మన్న,రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ.

బోయ క్రాంతి నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏపీ వివిఎస్

ఈనెల 10వ తేదీన మోసపోయిన వాల్మీకి జాతి కొరకు 2025 మంది వాల్మీకి బోయలతో దృఢ సంకల్ప దీక్షను విజయవంతం చేయాలని రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయ పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపీ వి బి ఎస్) రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి నాయుడు పిలుపునిచ్చారు. రాష్ట్ర ఐక్య వాల్మీకి బోయక పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు వాల్మీకి బి లక్ష్మన్న, మరియు ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఏపీ విబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ క్రాంతి నాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వాల్మీకి బోయలను ఎస్టీలుగా చేర్చుట గురించి 40 సంవత్సరాలు పైగా పోరాటం చేస్తున్నామని కానీ ఇంతవరకు అది కార్యరూపం దాల్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వాల్మీకుల ఈ క్రింది డిమాండ్లను డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. రాబోవు కాలంలో అన్ని సంఘాలను కలుపుకొని రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్రవ్యాప్తంగా వాల్మీకి బోయల పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

1 వాల్మీకులను/ బోయ ఎస్టీలుగా గుర్తించాలి.

2 వాల్మీకులకు / బోయ విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి.

3 వాల్మీకి /బోయలకు సెక్యూరిటీ రేజర్మెంట్ కల్పించాలి.

4 ప్రతి నియోజకవర్గంలో వాల్మీకి బోయల భవనాలు నిర్మించాలి.

5 వాల్మీకి కార్పొరేషన్ కు నిధులు విడుదల చేయాలి.

పై డిమాండ్లను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

ఈ సమావేశంలో ఏపీ వి బి ఎస్ రాష్ట్ర కార్యదర్శి రామనాయుడు,జిల్లా అధ్యక్షులు అర్జున్, తాలూకా అధ్యక్షులు నరసింహులు, ఇంకా ముఖ్య నాయకులు భీమన్న,మహేష్,వీరారెడ్డి మరియు ఇతర వాల్మీకి నాయకులుపాల్గొన్నారు


## కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబును జీవితాంతం గుర్తు పెట్టుకోండి




పుట్టపర్తి, నవంబర్ 4 (అనంత ప్రభ)

ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి ఆర్థిక భరోసాని ఇవ్వడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా వారిని ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కొంత ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గంలో అనారోగ్యానికి గురై ఆస్పత్రికి లక్షలాది రూపాయలు వెచ్చించి ఇబ్బంది పడుతున్న పలు కుటుంబాలకు పుట్టపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక చెక్కులను అందజేశారు. పుట్టపర్తి మండలం నిడి మామిడి కి చెందిన శాంతమ్మకు రూ 88,729 ల చెక్కును ,ఆమడ గూరు మండలం తుమ్మల పంచాయతీకి చెందిన కుంచే ఆనంద్ కు రూ. 58631 ల ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసాను కల్పిస్తున్నారని తెలిపారు. సొంత రక్త సంబంధీకులు కూడా ఆర్థిక సహాయం చేయడానికి వెనుకాడుతున్న ఈ రోజుల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు కొంత ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసి ఆదుకోవడం ఎంతో అభినందనీయమన్నారు. ఆపదలో సహాయం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కూటమి ప్రభుత్వాన్ని జీవితాంతం గుర్తుపెట్టుకోవాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన ఆర్థిక సహాయాన్ని కుటుంబ అవసరాల కోసం సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర ఆ కుటుంబాలను కోరారు. ఈ డబ్బులు వృద్ధా చేసుకోకుండా కుటుంబ అవసరాల కోసమే ఉపయోగించుకొనేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గ స్థానిక టిడిపి నాయకులు కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజనం పథకం,అసైన్మెంట్ పుస్తకాలను తనిఖీ చేసిన ఎంఈఓ-2 సాయి కృష్ణ



కూడేరు, నవంబర్ 4 (అనంత ప్రభ)

కూడేరు మండల పరిధిలోని ఇప్పేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు అంతరగంగా పాఠశాలను మండల విద్యాధికారి-2 సాయి కృష్ణ మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయా పాఠశాలలోనే మధ్యాహ్నం భోజన పథకంలో పాఠశాలలోని మెనూ సక్రమంగా పాటిస్తున్నారా , మధ్యాహ్న భోజనం ఎలా తయారు చేస్తున్నారు అనే వాటిపై ఆయా పాఠశాలలోని టీచర్లను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పాఠశాలల్లోనే అసైన్మెంట్ పుస్తకాలను సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా సర్వేపల్లి రాధాకృష్ణ విద్య కిట్లను నిర్వహణ సక్రమంగా పాటిస్తున్నారా లేదా ప్రతి విద్యార్థి విద్యార్థినీలకు ఆఫర్ ఐడి సక్రమంగా నిర్వహిస్తున్నారని వాటిపై ఆరా తీశారు.

## భారత క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లో ద్వితీయ బహుమతి పొందిన సర్పంచ్ హనుమంతరెడ్డి



కూడేరు, నవంబర్ 4 (అనంత ప్రభ)

కూడేరు మండలం పి.నారాయణపురం గ్రామ పంచాయతీకి జాతీయ స్థాయిలో గౌరవం సర్పంచ్ సంప్రదాయంలో (స్త్రీ మిత్ర పంచాయతీ)" అంశంపై అక్టోబర్ నెలకు నిర్వహించిన జాతీయ స్థాయి పోటీలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపురం జిల్లా, కుడేరు మండలం,పి.నారాయణపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ శ్రీ కుమ్మతి హనుమంతరెడ్డి రెండవ బహుమతిని సాధించారు. ఈ పోటీలో దేశవ్యాప్తంగా అనేక మంది సర్పంచ్‌లు పాల్గొన్నారు. మహిళా శక్తి, సురక్షిత వాతావరణం, మరియు మహిళల సమాన భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే పంచాయతీ చర్యల ఆధారంగా ఈ ఎంపిక జరిగింది. ఈ సందర్భంగా శ్రీ కుమ్మతి హనుమంతరెడ్డి మాట్లాడుతూ,మా గ్రామంలో మహిళల ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, వారిని నిర్ణయాల్లో భాగస్వామ్యం చేయడం మా ప్రధాన లక్ష్యం. ఈ గౌరవం పి.నారాయణపురం ప్రజలందరికీ చెందుతుంది" అన్నారు. ఈ బహుమతిని క్వాలిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్పంచ్ సంవాద్ సంస్థ ప్రకటించింది


## కార్తీక మాసం రెండో వారం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, నవంబర్ 4 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం పంపనూరు గ్రామంలో వెలసినటువంటి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కార్తీకమాసం రెండవ మంగళవారం సంధర్భంగా శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి పాలాభిషేకం పంచామృత అభిషేకం, బంగారు కవచ అలంకరణ,ఆకుపూజ ,అర్చన మహానైవేద్యం , మహామంగళహారతి, పల్లకి సేవ మరియు, శ్రీ సుబ్రహ్మణ్య కళ్యాణం, మరియు రాహు కాలం పూజలో భాగంగా కుజదోష కాలసర్పదోష సర్పదోష నివారణ కొరకు "శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి మూల మంత్ర బీజాక్షర హెూమము" నిర్వహించడమైనది భక్తులు స్వామివారి అభిషేకం, కళ్యాణం మరియు హెూమము నందు పాల్గొనడమైనది.

## జయంత్-మౌనికల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరైన జనసేన తోట ఓబులేసు మరియు తోట రామమోహన్



శింగనమల, నవంబర్ 4 (అనంత ప్రభ)

అనంతపురం నగర వాస్తవ్యులు, జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్ ఆహ్వానం మేరకు అనంతపురం నగరం లోని గుత్తి రోడ్డు నందు గల బల్ల కన్వెన్షన్ లో జరిగిన వెంకటేష్ కుమారుడు జయంత్-మౌనిక ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన జనసేన పార్టీ సింగనమల మండల అధ్యక్షులు తోట ఓబులేష్ మరియు యువ నాయకుడు తోటరామమోహన్ ఈ కార్యక్రమంలో మధు శేఖర్, తాహిర్, భాష తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్



ఆదోని, నవంబర్ 4 (అనంత ప్రభ)

కర్నూలు జిల్లా ఆదోని పట్టణంలో ఇవాళ నూతనంగా ఎస్సై బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఇస్వి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామ ప్రజలకు నమస్కారం, కర్నూలు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఒక్కటావా తారీకు ఈ స్టేషన్ ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించాను. గ్రామ ప్రజలకు పోలీసు వారి తరఫున హెచ్చరికలు డ్రంకన్ డ్రైవ్ చేయడం గాని అలాగే సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు పోస్ట్ చేయడం గాని ఇలాంటివి ఏవి చేయకూడదు. అని తెలిపారు.